# అనంతపురం సిటీ



## ప్రాంతీయ వార్తలు

# ఆంగ్లంపై నైపుణ్యం పెంచుకోవాలి




ఆంగ్లం నైపుణ్యం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డా.శ్యాంసన్ థామస్

అనంతపురం సిటీ, నవంబర్ 26 : విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆంగ్లంపై నైపుణ్యం పెంచుకోవాలని ఓరియంట్ బ్యాల్‌స్వాన్ సంస్థ ఆర్‌ఎస్‌ఎం జి.సుధాకర్‌రెడ్డి సూచించారు. శనివారం తమ సంస్థ రూపొందించిన న్యూ ఇంగ్లీషు జంక్షన్ సీరీస్ అనే పుస్తకాన్ని నగరంలనో ఓ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ఆర్‌ఎస్‌ఎం మట్లాడుతూ ఈ పుస్తకంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా ఇంగ్లీషు గ్రామర్, మాట్లాడే భాషను రూపొదించించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఆనంద్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.